
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 299 | హైదరాబాద్ | సోమవారం | 15 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






# మహేశ్వరంలో పర్యాటక నగరం

● ప్రపంచంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం

● అభివృద్ధి ప్రాజెక్టులతో జిల్లాకు మహర్దశ! ● న్యూయార్క్ నగరంతో పోటీపడేలా మహేశ్వరంలో నూతన నగరాన్ని నిర్మించే బాధ్యత సర్కారుదే ● హైదరాబాద్ ఫార్మా భూముల్లో యూనివర్సిటీలు, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటు ● రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీ కేంద్రంగా మార్చుతాం ● త్వరలోనే హయత్‌నగర్‌కు మెట్రో.. నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునేలా ప్రణాళిక ● ఔటర్ రింగ్ రోడ్డుతో జిల్లాలో పెరిగిన భూముల విలువ ● గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**తెలంగాణవీణ,రంగారెడ్డి అర్బన్, జూలై 14:**

పలు అభివృద్ధి ప్రాజెక్టుల రాకతో రంగారెడ్డి జిల్లాకు మహర్దశ పట్టనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, దీనికి మరింత ఊతం ఇచ్చేలా ప్రభుత్వం నూతన ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్‌గూడ తాటివనంలో గౌడన్నలకు రక్షణ కవచం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం హాజరై ప్రసంగించారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు వంటి బడా ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే వచ్చాయన్నారు. రానున్న కాలంలో న్యూయార్క్ నగరానికి పోటీ పడేలా మహేశ్వరంలో నూతన పర్యాటక నగరాన్ని నిర్మించనున్నామని తెలిపారు. కుల వృత్తుల వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రానుందని, ప్రపంచంలోనే అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ తాటివనంలో సీఎం ఆదివారం ఈత మొక్క నాటారు. గౌడన్నలతో సీఎం, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు సహపంక్తి భోజనాలు చేశారు. గీత కార్మికులకు బీసీ కార్పొరేషన్ ద్వారా కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ కిట్ పనితీరును బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం సీఎంకు వివరించారు. అనంతరం గీత కార్మికులతో సీఎం ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం ప్రసంగిస్తూ.. అమెరికాలోని న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అత్యద్భుత నగరాన్ని నిర్మించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఊటీ కంటే మెరుగ్గా రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నామన్నారు. ఓడిపోయి ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లను అడుగుతున్నా.. ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలు కాదా? అని ప్రశ్నించారు. తామేం తెచ్చారో ప్రజలకు చెప్పాలని మాజీ పాలకులకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి పనులతోనే జిల్లాలో భూముల విలువ పెరిగిందన్నారు. డ్రగ్స్, గంజాయిలను సమూలంగా నిర్మూలిస్తామన్నా రు. త్వరలోనే హయత్‌నగర్‌కు మెట్రో రానుందని, ఇందుకు ప్రణాళికలూ పూర్తయ్యాయని తెలిపారు. హయత్‌నగర్‌లో

వివరాలు 2లో



## జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌పై సుప్రీంకోర్టుకు కేసీఆర్

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ అంశంలో భారాస అధినేత కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కమిషన్ పంపిన సమన్లపై హైకోర్టు ఈ నెల 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం సోమవారం విచారణ జరపనుంది. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలంటూ కేసీఆర్ దాఖలు చేసిన పిటిష న్‌ను హైకోర్టు సీజే ధర్మాసనం కొట్టేసిన విషయం తెలిసిందే.



## ఆందోళన వద్దు.. ఇదే చివరి డీఎస్సీ కాదు : డిప్యూటీ సీఎం భట్టి

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:**

డీఎస్సీపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళన చెందవద్దని ఇదే చివరి డీఎస్సీ కాదని సూచించారు.మరో డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, 5 నుంచి 6వేల పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ వాయిదా వేస్తే పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడు దల చేస్తాం అని తెలిపారు.విద్యావ్యవస్థ బలోపేతం, పేద విద్యా ర్థులకు మంచి విద్య అందించాలని డీఎస్సీ ప్రకటించాం అని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలే సిందని.. పదేళ్లు అధికారంలో ఉన్నా గత ప్రభుత్వం డీఎస్సీని నిర్వ హించలేదు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్ల కోసం తాపత్రయపడ్డారు అని అన్నారు.మా ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చాం.. 16వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గుర్తించి 19,718 మంది టీచర్లు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాం అని తెలిపారు. ఇక ఇప్పటికే 2 లక్షల 500మందికి పైగా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకు న్నారని. మొత్తం 2 లక్షల 79 వేల మంది దరఖాస్తు చేసుకు న్నారని వెల్లడించారు.ఇక డీఎస్సీ పోస్ట్ పోన్ చేయమని కొంత మంది ధర్నాలు చేస్తున్నారు. మా ప్రభుత్వం రాగానే గ్రూప్ 1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యు వకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించాం అని తెలిపారు. గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ పోన్ చేసిందని. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్ళీ మేం షెడ్యూల్ చేశాం అని పేర్కో న్నారు. ఇవి కాక వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 13,321 పోస్టులను టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నాం. డీఎస్సీని కూడా పకడ్బందీగా నిర్వహిస్తాం. మరో డీఎ స్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే పోస్టు ల సంఖ్యతో నోటిఫి కేషన్ విడుదల చేస్తాం. అందరూ మంచిగా ప్రిపేర్ అయ్యి ఉద్యో గాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు.

## చంద్రబాబుతో భేటీపై మహారాష్ట్ర సీఎం శిందే ట్వీట్



**తెలంగాణవీణ,ముంబయి,జులై 14:** ముంబయి పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే తో భేటీ అయ్యారు. తన అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు శిందే సాదర స్వాగతం పలికారు.పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలికవసతుల అభివృద్ధి, పలు ఆర్థిక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఇద్దరు సీఎంల మధ్య దాదాపు అరగంట పాటు చర్చలు కొనసాగినట్లు తెలుస్తోంది. చంద్రబాబుతో భేటీకి సంబంధించిన ఫొటోలను సీఎం ఏక్‌నాథ్ శిందే తన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు.

## దాడి తర్వాత స్పందించిన ట్రంప్




## బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగింపు..!



**తెలంగాణవీణ,న్యూఢిల్లీ, జులై 14:** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డాను ఈ ఏడాది చివర వరకు కొనసాగించే అవకాశాలున్నాయి. దీంతో కొత్త సంవత్సరంలో కాస్తా అటు ఇటుగా కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది.అసలు అయితే జేపీ నడ్డా పార్టీ అధ్యక్ష పదవి గతంలోనే పూర్తయింది. అయితే 2024, జూన్ వరకు ఆయన పదవి కాలాన్నీ పొడిగించారు. దీనిని మళ్లీ పొ డి గిం చ నున్నా ర ని సమాచారం. గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన జేపీ నడ్డాను.. ఆ సభలో బీజేపీ పక్ష నేతగా నియమించారు. అలాగే మోదీ కేబినెట్‌లో ఆరోగ్య, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ మంత్రిగా ఆయనకు కీలక భాద్యతలు కట్టబెట్టారు. ఇక ఆగస్ట్ 1వ తేదీ నుంచి బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక కోసం ప్రక్రియ ప్రారంభం కానుంది.అందులోభాగంగా జిల్లా, రాష్ట్ర యూనిట్లలో పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు ప్రక్రియ మొదలవుతుంది. అది సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుంది. అనంతరం సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 30 వరకు క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రచారం నడుస్తుంది. ఆ తర్వాత క్రియాశీల సభ్యత్వ నమోదు పరిశీలన అక్టోబర్ 1 నుంచి 15 వరకు సాగనుంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ నిబంధనల ప్రకారం.. పార్టీలోని ప్రతి ఒక్కరు 9 ఏళ్లకొక్కసారి సభ్యత్వ నమోదును రెన్యువల్ చేయించుకో వాల్సి ఉంటుంది. దీంతో ప్రధాని మోదీతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మొదలుకొని ప్రతి ఒక్కరు తమ తమ సభ్యత్వ నమో దును రెన్యువల్ చేయిం చుకో నున్నారు. ఇక నవంబర్ 1 నుంచి నవం బర్ 15వ తేదీ వరకు మండల ప్రెసిడెంట్ల ఎన్నికలను నిర్వహించ నుంది. ఆ తర్వాత నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు జిల్లా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు.అలా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వారంతా పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. అంటే డిసెంబర్ 1వ తేదీ అనంతరం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఇంకోవైపు సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం ఈ ఏడాది చివర లేకుంటే వచ్చే ఏడాది తొలినాళ్లలో మహారాష్ట్ర, ఝార?ండ్, హరియాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఎన్నికల పూర్తయ్యే వరకు బీజేపీ అధ్యక్షుడిగా జేపీ నడ్డానే కొనసాగనున్నారనేది సుస్పష్టమైంది.

## కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు



**తెలంగాణవీణ,న్యూఢిల్లీ, జులై 14:** మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఏదైనా జరిగితే బీజేపీదే బాధ్యత అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మంత్రి అతిషి స్పష్టం చేశారు.ఆదివారం న్యూఢిల్లీలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. జైల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సరైన రీతిలో వైద్య సహాయం అందించకుండా చంపాలని బీజేపీ పథక రచన చేసిందని ఆరోపించారు.

## కాంగ్రెస్ డిప్యూటీ లీడర్‌గా గౌరవ్ గొగోయ్



# హరీశ్‌రావుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**తెలంగాణవీణ,కరీంనగర్,జూలై 14:** భారాస నేత హరీశ్‌రావుపై కేంద్రమంత్రి, భాజపా నేత బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ భాజపాలోకి వచ్చినా రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాల్సిందేనని అన్నారు.ఆయనకు ప్రజాభిమానం ఉందని, సునాయాసంగా గెలుస్తారని చెప్పారు. 'కేసీఆర్, కేటీఆర్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. హరీశ్‌రావు ఉద్యమ నాయకుడు.. జనంలో మంచి పేరుంది.నేను ఇలా అన్నానని హరీశ్ నాకు ఫోన్ చేశారనో, భాజపాలో చేరుతున్నారనో అనుకోవద్దు. భాజపాలో చేరాలని చాలా మంది భారాస ఎమ్మెల్యేలకు ఉంది. కానీ, చేరమని మేం ఎవరినీ అడగట్లేదు. భాజపాలోకి ఏ ఎమ్మెల్యే వచ్చినా రాజీనామా చేసి రావాల్సిందే. వారిని గెలిపించుకునే బాధ్యత మాది"అని బండి సంజయ్ అన్నారు.

## హైదరాబాదులో భారీ వర్షం..

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** గత కొన్ని రోజులుగా హైదరాబాదులో దాదాపు ప్రతి రోజూ వర్షం పడుతోంది. ఇవాళ కూడా సాయంత్రం హైదరాబాదులోని పలు ప్రాంతాలను భారీ వర్షం ముంచెత్తింది.మియాపూర్, చందానగర్, లింగంపల్లి, హైదర్ నగర్, కూకట్ పల్లి, మూసాపేట్, బాచుపల్లి, కేపీహెచ్ బీ కాలనీ, ప్రగతి నగర్, నిజాంపేట్, మల్కాజిగిరి, నేరేడ్ మెట్, కుషాయిగూడ, చర్లపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, వీఎస్టీ, కాచిగూడ మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈశాన్య రుతుపవనాలు క్రియాశీలకంగా ఉండడంతో పాటు, ఉపరితల ఆవర్తనంకారణంగారాష్ట్రాల్లోవిస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ..



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.'గతంలో ఇదే డిమాండ్ భట్టి విక్రమార్క చేశారు. మీ ప్రకటనకు కట్టుబడి 1:100 చొప్పున ఎంపిక చేయాలి. గ్రూప్ 2,3 పోస్టుల సంఖ్య పెంచాలి. మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. నిరుద్యోగులకు రూ.4వేలు భృతి ఇవ్వాలి' అని లేఖలో పేర్కొన్నారు.

## నేడు కాంగ్రెస్లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే?

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్లోకి వెళ్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. నిన్న రాత్రి ఆయన సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి, పార్టీలో చేరికపై చర్చించారని వార్తలొచ్చాయి.దీంతో నేడో, రేపో మహిపాల్ రెడ్డి హస్తం గూటికి చేరతారనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఆయనపై ఈడీ దాడులు జరిగాయి. దీంతో బీజేపీలో చేరాలని భావించినా.. అనుచరుల ఒత్తిడితో నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# దాడి తర్వాత స్పందించిన ట్రంప్

**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** తనపై హత్యాయత్నం తర్వాత అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తొలిసారి స్పందించారు. ర్యాలీలో ప్రసంగిస్తున్న సమయంలో శబ్దంతో ఏదో చెవిపై దూసుకుపోయినట్లు అర్థమైందని చెప్పారు. రక్తస్రావం జరగడంతో, ఆ తర్వాత ఏమైందో గ్రహించినట్లు పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమై మోకాళ్లపై కూర్చున్నట్లు వెల్లడించారు. దేశంలో ఇలాంటి ఘటన జరగడం నమ్మశక్యంగా లేదన్నారు. ప్రస్తుతం ట్రంప్ ఆరోగ్య పరిస్థితి క్షేమంగానే ఉంది.




# ముగిసిన వీహెచ్‌పీ న్యాయవాదుల జాతీయ సమావేశాలు

**తెలంగాణవీణ,శంషాబాద్ రూరల్, జూలై 14:** శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో గల త్రిదండి చిన జీయర్‌స్వామి ఆశ్రమంలో రెండు రోజుల పాటు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్ న్యాయవాదుల విభాగ 3వ జాతీయ సమావేశాలు ఆదివారం ముగిశాయి.ఈ సమావేశాలను శనివారం చిన జీయర్ స్వామి ప్రారంభించారు. వీహెచ్‌పీ కేంద్రీయ అధ్యక్షుడు అలోక్‌కుమార్, జాతీయ సహాయ ప్రధాన కార్యదర్శి సురేంద్రజైన్,




లీగల్ సెల్ జాతీయ కన్వీనర్ దిలీప్ త్రివేది, కో–కన్వీనర్ అభిషేక్, శ్రీనివాస్, పలువురు సుప్రీం కోర్టు, హైకోర్టుల మాజీ జడ్జిలు, వివిధ రాష్ట్రాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాల అజమాయిషీ నుంచి హిందూ ఆలయాలను విడిపించేందుకు చేపట్టాల్సిన న్యాయ ప్రక్రియ, వక్ఫ్ బోర్డు దురాక్రమణలకు అడ్డుకట్ట వేయడం, రాజ్యాంగ విరుద్ధమైన ఈ చట్టాన్ని రద్దు చేయడం, దేశంలో ప్రమాదకరంగా మారిన జనాభా అసమతుల్యత, కామన్ పాపులేషన్ పాలసీ, యూనిఫాం సివిల్ కోడ్ అమలు, ముస్లిం రిజర్వేషన్ రద్దు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించామన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా అమలువుతున్న చట్టాలపై వీహెచ్‌పీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేపట్టేందుకు తీర్మానించినట్లు తెలిపారు. జాతీయ సమావేశాల్లో వీహెచ్‌పీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ జస్మత్, రాష్ట్ర కో–కన్వీనర్లు నర్సింహారావు, రాధికాశర్మ, శ్యామ్‌సుందర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో పర్యాటక నగరం

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఎక్కితే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునేలా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూముల్లో వివిధ యూనివర్సిటీలను, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటు చేసేలా పథకాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో తాటి వనాలు తగ్గుతున్నాయని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచుతామని తెలిపారు. వన మహోత్సవంలో తాటి, ఈత చెట్లను పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువు కట్టలపై ఈత మొక్కలు నాటేలా అధికారులతో చర్చించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. గౌడన్నలు పౌరుషానికి, పోరాటాలకు ప్రతీకలని కొనియాడారు. జిల్లాకు ఎన్నో కీలక ప్రాజెక్టులు తేవటంలో మాజీ మంత్రి టి.దేవేందర్‌గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం కుల వృత్తుల కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కుల వృత్తుల వారు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దాలని సీఎం పిలుపునిచ్చారు.

### 'పట్నం' నియోజకవర్గానికి ఐటీ కంపెనీలు తెండి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఐటీ కంపెనీల ఏర్పాటుకు కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. నియోజకవర్గంలో వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములున్నాయని, వాటిల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. దాంతో నిరుద్యోగులకు అవకాశాలు లభిస్తాయన్నారు. కోహెడలో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత పాలకులు 'పట్నం' నియోజవర్గంలోనే 2వేల ఎకరాల భూములను అమ్మేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, డి.శ్రీధర్‌బాబు, భువనగిరి ఎంపీ శ్యామా కిరణ్‌కుమారర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, దయానంద్, మల్లేశం, ఏవీఎన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, ఆర్డీవో అనంతరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో పది వేలకు చేరిన డెంగ్యూ కేసులు..



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** కర్ణాటకలో డెంగ్యూ వ్యాధి మరింతగా వ్యాపిస్తోంది. కేసుల సంఖ్య పది వేలకు చేరుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు 9,000కుపైగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.ఈ వ్యాధి బారిన పడి ఇప్పటి వరకు ఏడుగురు మరణించారు. జులై 13 వరకు 66,298 మందికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 9,082 మందికి పాజిటివ్గా తేలింది. గత 24 గంటల్లో 2,557 మందిని పరీక్షించగా, 424 మందికి డెంగ్యూ పాజిటివ్గా నమోదైంది.జ్వరం వల్ల 353 మంది ఆస్పత్రిలో చేరారని, వారిలో 119 మంది గత 24 గంటల్లో ఆసుపత్రి పాలయ్యారని వైద్యాధికారులు తెలిపారు. కాగా, జనవరి నుంచి జులై 13 వరకు రాజధాని బెంగళూరు ప్రాంతాల్లో 2,830 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా 110 మంది ఆస్పత్రి పాలయ్యారు. గత 24 గంటల్లో కొత్తగా 202 డెంగ్యూ కేసులు నమోదు కావడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు చిక్కమగళూరులో జులై 13 వరకు 599 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా నమోదైన కేసుల్లో రెండో స్థానంలో ఈ నగరం ఉంది. 5,725 మంది పెద్దలకు డెంగ్యూ పరీక్ష నిర్వహించగా 18 మందికి పాజిటివ్గా నిర్ధారణ అయ్యింది. అలాగే సంవత్సరం నుంచి 18 ఏళ్ల లోపు వయస్సున్న 3,203 మంది పిల్లలు, ఏడాది లోపు వయస్సున్న 154 మంది శిశువులకు కూడా డెంగ్యూ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు వెల్లడించారు.

# వలస ఎంత వాస్తవమో.. వలసలోన దోపిడీ కూడా అంతే వాస్తవం : కేటీఆర్




**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** వలస ఎంత వాస్తవమో.. వలసలోన దోపిడీ కూడా అంతే వాస్తవం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. స్వర్ణ కిలారి రాసిన మేక బతుకు పుస్తకాన్ని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణలో పాల్గొన్న కేటీఆర్ ప్రసంగించారు.నేను స్వయంగా దుబాయ్ వెళ్ళాను.. అక్కడ ఉన్న లేబర్ క్యాంపులో కార్మికుల కష్టాలను చూశాను. గల్ఫ్ కార్మికుల కష్టాలు విన్నా.. చూసినా గుండె తరుక్కుపోతుందన్నారు. అక్కడ వారు నివసిస్తున్న పరిస్థితులను చూస్తే బాధ అవుతుంది. గతంలో గల్ఫ్ కార్మికుల కోసం పాలసీ తేవాలని ప్రయత్నం చేశాం. టామ్‌కామ్ సంస్థ ద్వారా కొంత ప్రయత్నం చేశాము. కానీ మరింత ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉన్నది. వలస ఎంత వాస్తవమో.. వలసలోన దోపిడీ కూడా అంతే వాస్తవం.. అది దుబాయ్ అయినా హైదరాబాద్ అయినా ఇంకెక్కడైనా. పెద్దూరు వలస కార్మికుల కోసం దుబాయ్‌లోని జైలుకు వెళ్లి కలిసి వచ్చాను. వారిని విడిపించేందుకు అనేక ప్రయత్నాలు చేసి.. సంవత్సరాల తర్వాత చివరికి ఇండియాకి తీసుకు రాగలిగామని కేటీఆర్ పేర్కొన్నారు.గతంలో సుష్మా స్వరాజ్ విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల నుంచి గల్ఫ్‌కి జరుగుతున్న ఆడవాళ్ళ అక్రమ రవాణాపైన చర్చించారు.. ఆ దిశగా దాని అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి. ఒకనాడు దేశంలో ఎక్కడ నిర్మాణం జరిగిన పాలమూరు జిల్లా నుంచి వలసలు ఉండేవి. ఈరోజు గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ దాకా అనేక రంగాల్లో రాష్ట్రాలు నుంచి తెలంగాణకు వలస వస్తున్నారు. ప్రస్తుతం సమాజంలో చదివే అలవాటు బాగా తగ్గుతూ వస్తుంది. ఇలాంటి సమయంలోను అన్విక్షకి సంస్థ ఈ పుస్తకాన్ని తీసుకురావడం హర్షనీయం. సమాజంలో చైతన్యం, మార్పు తీసుకురాగలిగే సాహిత్యానికి మరింత మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా పుస్తక ప్రచురణలతో పాటు డిజిటల్ మాధ్యమల ద్వారా ఆడియో పుస్తకాల ద్వారా ఈ దిశగా మరింత ప్రయత్నం జరగాలని కేటీఆర్ సూచించారు.

# కాంగ్రెస్ డిప్యూటీ లీడర్‌గా గౌరవ్ గొగోయ్



**తెలంగాణవీణ,న్యూఢిల్లీ, జులై 14:**కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభలో ఆ పార్టీ డిప్యూటీ లీడర్‌గా గౌరవ్ గొగోయ్‌ను నియమించింది. ఇక సభలో చీఫ్ విప్‌గా కొడిక్కునిల్ సురేష్‌ను, అలాగే విప్‌లుగా మాణిక్యం ఠాగూర్, జావేద్‌ను ఎంపిక చేసింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె. సి. వేణుగోపాల్ ఆదివారం ఎక్స్ వేదికగా పార్టీ నిర్ణయాన్ని ప్రకటించారు. ఇక వీరి నియమాకాన్ని ఉటంకిస్తూ.. లోక్‌సభ స్పీకర్‌కు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ లేఖ రాశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సలహాలు, సూచనలతో లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలపై గళమెత్తుతాయని ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# ఆగస్టులో అమెరికాకు సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణవీణ,హైదరాబాద్,జూలై 14:** సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులో అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 3 నుంచి 10వ తేదీ వరకు అక్కడే ఉండనున్నారు. దీనికోసం ఆయన తాజాగా తన పాస్ పోర్టును రెన్యువల్ చేయించుకున్నారు.ఇది వ్యక్తిగత పర్యటనా? అధికారిక పర్యటనా? అనేది తెలియాల్సి ఉంది. టూర్లో భాగంగా ఆయన ఎన్నారై పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తారని సమాచారం.

# మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌ను పరామర్శించిన కేటీఆర్



**తెలంగాణవీణ,హైదరాబాద్, జులై14:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు పువ్వాడ అజయ్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న పువ్వాడ అజయ్ కుమార్‌ను కేటీఆర్ కలిసి, ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పలువురు మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు, తదితరులు ఉన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఆఫీస్ ఎదుట ఆటోడ్రైవర్ల నిరసన

**తెలంగాణవీణ,ఖమ్మం,జులై14:** ఆటోడ్రైవర్ల పట్ల ఐఎన్‌టీయూసీ వైఖరిని నిరసిస్తూ ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా, నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం(సంజీవ్‌రెడ్డి భవనం) వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఆదివారం సంజీవ్‌రెడ్డి భవనంలో జరిగిన ఆటోవర్కర్స్ యూనియన్ సమావేశాన్ని ఆటో కార్మికులు బహిష్కరించి పెద్దఎత్తున ఆందోళన చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించకుండా కొత్తవారికి యూనియన్ బాధ్యతలు ఇస్తామ నడంపై కార్మికులంతా మండిపడ్డారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా విప్లవ్‌కుమార్‌నే కొనసాగించాలని నాయకులను డిమాండ్ చేశారు.ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షుడు గయజ్ పాషా మాట్లాడుతూ తనపై నగర అధ్యక్షుడు నరాల నరేశ్ కొంతమందిని హత్యకు పురమాయించాడని ఆరోపించాడు. ఈ విషయాన్ని జిల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రెండువర్గాలుగా విడిపోయిన ఆటో కార్మికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు.



## యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ప్రభుత్వ విప్



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ఉదయం 6:00గంటలకు పాల్గొననున్నారూ.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలలా,ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున గిరిప్రదక్షిణ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.

## రియాజ్ గోఎహెడ్...

**- భరోసా ఇచ్చిన ఎంపి రఘురాం రెడ్డి**

**- పులకించిపోయిన మహమ్మద్ రియాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):**ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఆదివారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రజలను కార్యకర్తలను నాయకులను కలుసుకునేందుకు పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. రఘురాం రెడ్డి గెలుపుకు తన వంతుగా కృషి చేసిన ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ మొహమ్మద్ ఎంపీ రఘురాం రెడ్డిని కలిశారు. మహమ్మద్ రియాజ్ ను చూసిన ఎంపీ నీకు నేనున్నానంటూ భరోసా ఇవ్వడంతో రియాజ్ సంతోషంతో పులకించిపోయాడు. అనంతరం మహమ్మద్ రియాజ్ ఎంపీ రఘురాం రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**- కేసిఆర్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**గజ్వేల్ పట్టణంలో బోనాల పండుగ సందర్భంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినా మెదక్ ఎంపీ రఘునందన్ రావు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి రోజుకో టిఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంటూన్నారని అన్నారు. కేసులు పెట్టిస్తామని పనులు ఇస్తామని పలు విధాలుగా భయపెట్టి పార్టీలో చేర్చుకున్న రేవంత్ రెడ్డి త్వరలో కేసిఆర్ కు పట్టిన గతే పడుతుందన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ న్యాయవాదులు మౌనంగా ఉన్నారని సుప్రీంకోర్టు న్యాయవాదులు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రతిరోజు భారత రాజ్యాంగం పుస్తకాలు పట్టుకొని పార్లమెంట్ లో ప్రదర్శిస్తున్న రాహుల్ గాంధీ తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేని కొనుగోలు చేస్తుంటే ఎందుకో చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరితే ఆ ఎమ్మెల్యేను అనర్హులుగా ప్రకటించాలని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసిందని, ఇక్కడి న్యాయమూర్తులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతకుముందు గజ్వేల్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు చక్కటి వర్షాలు కురిసి ప్రజలంతా సంతోషంగా ఉండాలని దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, నాయిని సందీప్, నాయకులు జస్వంత్ రెడ్డి ఉప్పల మధు కుడిక్యాల రాములు, రాజశేఖర్ రెడ్డి, నరసింహ కుంకుమ రాణి వినోద కళ్యాణి నీరజ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి: బొజ్జ రాకేష్




**తెలంగాణవీణ,ఉప్పల్ :**ఉప్పల్ నియోజకవర్గం డివిజన్,దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నాయకులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ. 6000 వేల కోట్లు విడుదల చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు.అకాడమీ క్లియర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు సేకరించి ప్రభుత్వం పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశీలనలో అర్హులు అని తేలితే ముందుగానే 50 శాతం చెల్లించాలని కోరారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో మిగతా 50 శాతం మిగిలిన పూర్తి ఫీజు సంవత్సరం చివర్లో విద్యార్థులకు చెల్లించాలని, అయితే నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఏ మాత్రం పాటించడం లేదన్నారు.లేదన్నారు,విద్యార్థుల కోర్సు ముగిసే వరకు ఫీజులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వీలైనంత త్వరగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బొజ్జ రాకేష్ డిమాండ్ చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి మానుకొని విద్యార్థుల పట్ల న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉప్పల్ ఇన్చార్జి మాజీత్, ఈసీఐఎల్ ఇన్చార్జి నగర కంటి నాగరాజు, భుక్య అశోక్ నాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్‌లో భారీ వర్షం

**తెలంగాణా వీణ, హైద్రాబాద్:** ఆదివారం సాయంత్రం హైద్రాబాద్ లో భారీ వర్షం కురిసింది.కూకట్ పల్లి హిమాయత్ నగర్ బంజారాహిల్స్ చిక్కడ పల్లి లో భారీ వర్షం కురిసింది.దీంతో రోడ్లన్ని జలమయ మయ్యాయి.అసలే ట్రాఫిక్ సమస్య ఏర్పడడం తో ప్రయాణీకులు ఇటు వర్షానికి,ట్రాఫిక్ తో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

## బీజేపీ కార్యకర్తల అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నా: మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్



**తెలంగాణ వీణ, మల్కాజిగిరి:** అబ్దులపూర్ మెట్ లో ముఖ్య మంత్రి పర్యటనను దృష్టి లో పెట్టుకొని మల్కాజ్గిరి నేరెడ్‌మేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేయడాని కార్పొరేటర్ శ్రవణ్ ఖండించారు.అరెస్ట్ అయిన కార్యకర్తలను పరామర్శించిన కార్పొరేటర్ బీజేపీ కార్యకర్తలంటే ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి సంతోష్ కుమార్ , బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ , బిజెపి వినాయక డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ బిజెపి సీనియర్ నాయకులు ఎం సాయి కుమార్ బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు జి శ్రీకాంత్ యాదవ్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా నాయకులు ఏం సంతోష్ కుమార్, బీజేవైఎం వినాయక డివిజన్ జనరల్ సెక్రెటరీ కృష్ణ ప్రసాద్ , బిజెపి డివిజన్ సెక్రెటరీ జంగిర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలాలి డివిజన్లో ఎంపీ ఈటెల పర్యటన



**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మౌలాలి డివిజన్ అభివృద్ధి చేయడం కోసం దత్తత తీసుకున్న నని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కలిసి పర్యటించారు. కాలనీలలో ఎంపీ పర్యటించి, సమస్యలను స్వయంగా చూశారు. కార్పొరేటర్ గత కొంతకాలం ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎంపీకి వివరించారు. కాలనీలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి సమస్యలను త్వరగా పూర్తి అయ్యే విధంగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మౌలాలి డివిజన్ అభివృద్ధి కోసం దత్తత తీసుకుంటానని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ప్రోత్సాహంతో డివిజన్లలోఅభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని తెలిపారు. వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఇద్దరూ కలిసి వినాయక నగర్, మౌలాలి డివిజన్లో సమల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు భాను ప్రకాష్, మల్కాజిగిరి బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షుడు అని పెద్ద సాయిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, ఆర్ఎస్ఎస్ నాయకులు వాసుదేవరావు,, డివిజన్ బిజెపి అధ్యక్షుల ఓం ప్రకాష్ సాయి సురేష్ ,తపస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు పేద పిల్లలకు అండగా డిఫ్ ఎన్ఎస్ సంస్థ



**తెలంగాణ వీణ, తార్నాక:** వృద్ధులకు, అనాధ పిల్లలకు సేవ చేసేందుకు తమ వంతుగా వివిధ కార్యక్రమాలను చేపడుతు న్నామని డిఎఫ్ఎన్ఎస్ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. డిఎఫ్ఎం ఎస్ సంస్థ ఆధ్వర్యంలో మార్కెటింగ్ గ్రూపు సభ్యులు కలిసి సిక్ విలేజి లోని సాయిబాబా ఓల్డ్ ఏజ్ హోమ్ లో 50 మందికి భోజన సదుపాయం కల్పించారు. డిఎఫ్ఎన్ఎస్ సంస్థ ప్రతినిధులు తమ జీవితంలోంచి కొంత భాగం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంటారు. అందులో భాగంగా ఆదివారం సాయిబాబా ఓల్డ్ ఏజ్ హోమ్ లో పలువురికి షడ్రుచులతో కూడిన భోజనాన్ని అందజేశారు.డి ఎఫ్ ఎం ఎస్ ప్రతినిధులు దీపక్ వర్మ, నజీబ్,నర్సింగ్, శేఖర్, బాలకృష్ణ ,రవీందర్,నాగరాజ్,రాజేశ్వరి, రియాజ్, శివుడు, దత్తు,అర్షద్,ఆనంద్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి సన్నిధిలో ఎంపీ రఘురాం రెడ్డి

**- ప్రత్యేక పూజలు.. కార్యకర్తలతో మాటామంతి**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తెలంగాణ వీణ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలలో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించడం జరిగింది. స్థానికంగా పర్యటన ముగించుకున్న ఎంపీ పాల్వంచకు వెళ్లి అక్కడ ముందుగా పెద్దమ్మ తల్లి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఎంపీ రఘురాం రెడ్డితో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తనను భద్రాద్రి జిల్లా ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ రఘురామిరెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్‌లో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు

**- అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్: ఎమ్మెల్యే బీఎల్ఆర్,కార్పొరేటర్ బన్నాల**



**తెలంగాణ వీణ, ఉప్పల్:**చిల్కానగర్ డివిజన్లోని నార్త్ కళ్యాణ్ పూరిలో రూ. 35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అంతులేని విధంగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చెందుతుందని దశలవారీగా అన్ని పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్ లో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యంగా నిధుల సేకరణలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చిలుకానగర్ డివిజన్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపుకు సహకరిస్తున్నందుకు ప్రత్యేకంగా వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , ఎద్దుల కొండల రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్,మాస శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, పిటల్ నరేష్ , ఈరెల్లి రవీందర్ రెడ్డి,చేర్యాల శ్రీనివాస్, రామాంజనేయులు, గుడి మధుసూదన్ రెడ్డి, గూడూరు రమేష్ గౌడ్, బాలేందర్, ఎండి. షఫీ, నర్సింగ్ నేత, జిల్లాల ప్రవీణ్, కుమార్, మార్కా శీను, నార్త్ కళ్యాణ్ పూరి అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి, సాయి శ్రీనివాస్ , వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్ , వికాస్, రమణ గుప్తా, అమరేందర్ రెడ్డి,నార్త్ కళ్యాణ్ పూరి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నరసింహులు, శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, రామరాజు, మధుసూదన్ రెడ్డి, సాయి శ్రీనివాస్, గోవిందు, రాజన్న నాయక్ ,శరత్, సుచరిత, మమత, సునీత , లక్ష్మి, మంజుల, కృష్ణమోహన్, కవిత మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## తార్నాక, లాలాపేటలో భారీ వర్షం

**తెలంగాణ వీణ/లాలాపేట:** తార్నాక, లాలాపేట ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం వేళ భారీ వర్షం కురిసింది. పాదచా రులు, ఫుట్పాత్ వ్యాపారులు. ద్విచక్ర వాహనదారులు పూర్తిగా తడిసి ముద్దైనారు. తార్నాక చౌరస్తా, లాలాపేట అంబేద్కర్ విగ్రహం, రామ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఆర్టీసి బస్ షెల్టర్ వద్ద వరద నీరు భారీగా చేరింది. లాలాపేటలోని పలు లోతట్టు ప్రాంతాలైన సత్యానగర్, లక్ష్మీనగర్, శ్రీపురి కాలనీ, చంద్రబా బునగర్, వినోభానగర్, మాణికేశ్వర్నగర్లలో రోడ్లన్ని జలమ యమైనాయి. నాలాలు, మ్యాన్ హెూళ్లు పొంగిపొర్లాయి. లాలా పేటలోని ఓపెన్ నాలా ఉధృతంగా ప్రవహిస్తుంది. తార్నాక, లాలాపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆంతరాయం కల్గింది.



## మందుల సామేల్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్





**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:**తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ పుట్టిన రోజు సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించిన జన్మదిన వేడుక ల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బస్తీలోని పలు సమస్యల గురించి వినతి పత్రం..



**తెలంగాణ వీణ/తార్నాక:** తార్నాక డివిజన్ లోని లాలాపేట్ వినోభా నగర్ బస్తీ వాసులు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసి రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి దంపతుల్ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బస్తీలోని పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వినోభా నగర్ బస్తీలో విషపూరితమైన నాగు పాములు సంచరిస్తున్నాయని, పిల్లలు, ఆడవాళ్లు, వృద్ధులు భయందోళనకు గురవుతున్నామని, కావున సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేయగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారించాలని ఆదేశించగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రవికిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:** సాయి వైకుంఠ ట్రస్టు చైర్మెన్, సినీ నిర్మాత డాక్టర్ రవికిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోకాయాదవ్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. బర్త్ డే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రవికిరణ్ యాదవ్ అన్నారు. కరోనా కష్టకాలంలో వైకుంఠ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో మేడ మల్లేష్ యాదవ్, వేల్పుల పర్వతాలు, బోయిన మహేశ్,శివా, రాజన్న యాదవ్, కృపాకర్, కుమార్ యాదవ్, తరుణ్ యాదవ్, మనోహర్, మారం సతీష్, తువ్వ కుమారి యాదవ్ తదితరులున్నారు.




# సింగరేణి కాలేజీలో వ్రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** సింగరేణి సంస్థ లో ఖాళీగా ఉన్న జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ(జేఎంఈటి) టి అండ్ ఎస్ గ్రేడ్-సి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని జిఎం(సెక్యూరిటీ)జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.ఆర్. ధీక్షితులు పరిశీలించారు. 100 ఖాళీలకు గాను అర్హులైన 375 అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 361 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా



తెలియజేయటం జరుగుతుందని జిఎం పర్సనల్ ధీక్షితులు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణుగోపాలరావు, డిజిఎం(విజిలెన్స్) వి.ఎన్.వి.ఎస్.ఆర్. శాస్త్రి, విజిలెన్స్ ఆఫీసర్



పివిఎస్. శాస్త్రి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, డివైపిఎంలు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనం ఎత్తుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా** :శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆషాడ మాసం బోనాల మహోత్సవంలో భాగంగా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ ఆషాడ మాసం బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ గజ్వేల్ లో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం మున్సిపల్ పాలకమండలి ఆలయం పాలకవర్గం ఆధ్వర్యంలో దినదినం అభివృద్ధి చెందుతుందని సకాలంలో వర్షాలు కురిసి అందరు బాగుండాలి అని అన్నారు . గత ప్రభుత్వం కెసిఆర్ హయంలో బోనాల పండుగ ఎంతో వైభవంగా ప్రారంభించారాని ఈ సందర్భంగా



గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరుప్రతాపరెడ్డి,ఆలయ ధర్మకర్త కాల్వ శ్రీధర్ రావు, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పెన్షన్ తిరిగి చెల్లించాలనే ఉత్తర్వులను రద్దు చేయాలి

**- మున్సిపల్ కౌన్సిలర్ మునిగడప పద్మ విజ్ఞప్తి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** కొత్తగూడెం మున్సిపాలిటీ వ్యాప్తంగా 42 మందికి ఇతర పెన్షన్ పొందుతూ 2017 నుండి ఆసరా పెన్షన్ పొందిన వృద్ధులు వితంతువులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ 2000 రూపాయలని వారు వాడుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని వృద్ధులపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పునరాలోచించేసి ఆ ఉత్తర్వులను రద్దు పరచుకోవాలని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి అధికారులకు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వృద్ధాప్య వితంతు పెన్షన్లు కొంతమంది వృద్ధులు వితంతులు ఒక పెన్షన్ ఉండి రెండవ ఆసరా పెన్షన్ పొందుతున్నవారు ఇప్పటివరకు వారు వాడుకున్న 1,72,900 పై చిలుకు సొమ్ము తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులతో వృద్ధులు వితంతులు మానసిక ఆందోళన గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు వితంతువులు వారి కుటుంబ అవసరాల రిత్య బిపి షుగర్ తదితర జబ్బులకు వచ్చిన రెండు వేల రూపాయలు ఖర్చు చేసుకున్నారని తిరిగి అలాంటి పేద మధ్యతరగతి వారు డబ్బులు చెల్లించమంటే



ఎలా చెల్లిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో కొంతమంది రెండో పెన్షన్ వద్దని స్వచ్ఛందంగానే గత కొన్ని నెలల నుండి పెన్షన్ తీసుకోవడం మానేశారని కానీ వారు ఇప్పుడు గతంలో వాడుకున్న సొమ్ము మొత్తం తిరిగి చెల్లించాలని ఉత్తర్వులు అందించడంతో వారు ఆందోళన చెందుతున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర జిల్లా అధికారులు ఇచ్చిన ఉత్తర్వులపై పునర్ పరిశీలన చేసి ఉత్తర్వులను రద్దుచేసి వృద్ధులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రద్దయిన రైళ్లను వెంటనే పునరుద్ధరించాలి

**- రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో నాణ్యత ఉండాలి**
**- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** కొత్తగూడెం రైల్వే స్టేషన్లో జరుగుతున్న ఆధునికరణ పనులలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ఆదివారం మొదటిసారిగా ఎంపీ హెూదాలో విచ్చేసిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డికి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే అధికారులతో పాటు కాంగ్రెస్ శ్రేణులు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలు అధికారులు ఎంపీకి వివరించారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రయాణికులకు ఎటువంటి ఆటంకం కలిగించవద్దని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుండి గతంలో రద్దయినటువంటి పలు రైళ్లను పునరుద్దించాలని కోరారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మాస్టర్ విశ్వనాథ్, రైల్వే అధికారులు రామ్ భజన్ వీణ, పాషా, రాజారెడ్డి, ఎండి ఇర్ఫాన్, ఎండి జావద్, జేమ్స్ పాల్, ఖాజా బాబా, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, గోపాల్ రావు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.



### కొత్తగూడెం అభివృద్ధికి కృషి చేస్తా..

కొత్తగూడెం నియోజకవర్గాన్ని తన వంతుగా అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. ఆదివారం మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కేంద్రానికి విచ్చేసిన ఎంపీకి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికి పూలదండలతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి కొత్తగూడెం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కొత్తగూడెం నియోజకవర్గంలో 75 వేల ఓట్ల మెజారిటీని అందించిన నియోజకవర్గ ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంపీ నిధుల ద్వారా అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, గోపాల్ రావు, కోనేరు సత్యనారాయణ, జేవిఎస్ చౌదరి, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, మహమ్మద్ రియాజ్, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, ఆకునూరి, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, మసూద్, రావి రాంబాబు, ఐఎన్టియూసి నాయకులు ఎండి. రాజాక్, పితంబరం, సోమిరెడ్డి, విప్లవ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక మొక్క భావి తరాలకు ఆక్సిజన్: బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**తెలంగాణ వీణ, కంటోన్మెంట్:** ది హ్యూమన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా స్థానికుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కాంక్రీట్ జంగల్ గా మారుతూ పచ్చదనం కనుమరుగవుతోందని దీంతో భావితరాలకు ఆక్సిజన్ అందని పరిస్థితి ఉంటుందని ఆలాంటి పరిస్థితి రాకుండా ప్రతిఒక్కరు ఒక్కో మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. హ్యూమన్ ఫౌండేషన్ గత ఐదేళ్ల నుండి సమాజహితం కోసం, పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ




కార్యక్రమంలో పవన్ మెహత,కంటోన్మెంట్ స్పోర్ట్స్ పర్సన్స్ ప్రభుకుమార్ గౌడ్, సాయిబాబా యాదవ్, మోహన్ కుమార్, టీంకు గౌడ్, విట్టల్ యాదవ్, జ్ఞాన్ ప్రకాష్. మునిరాజ్ ముకేశ్, మధుకర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా రేపటి నుండి కొనసాగనున్న జైల్ల శాఖలోని వాడర్స్, బగ్లర్స్ బదిలీలను వెంటనే ఆపేయాలి

**- దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్**

**తెలంగాణ వీణ, ఓయూ:** భారత రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 జీవో 317 ప్రకారము ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రస్థాయి క్యాడర్ గా ఉన్న వాడర్స్ బగ్లర్స్ తెలంగాణ రాష్ట్రంలో జిల్లా క్యాడర్ గా మార్చి డిసెంబర్ 6 2021లో వివిధ జిల్లాలకు బదిలీ చేశారు అందుకు విరుద్ధంగా కాంట్రిజియస్ జీవో 54 ప్రకారము వీరిని జోనల్ కానీ జోనల్ విధానంలో తమ సొంత జిల్లా నుండి వివిధ జిల్లాలకు రేపటినుండి బదిలీ వెంటనే నిలిపివేయాలని దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు ఆదివారం తనను కలిసి వినతి పత్రం ఇచ్చిన



ఉద్యోగుల పక్షాన తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐజి స్థాయి పెద్ద క్యాడర్ అధికారులు దశాబ్దాలుగా ఒకే దగ్గర డ్యూటీ చేస్తుండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వివిధ జిల్లాల్లో పనిచేసిన వీరిని తెలంగాణ వచ్చిన తర్వాత సొంత జిల్లాలకు బదిలీ చేస్తూ 2001లోనే ఉత్తర్వులు వెలువడ్డాయి ఇంకా నాలుగు సంవత్సరాలు పూర్తికాకుండానే రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా భారత రాజ్యాంగము ప్రాథమిక ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ రేపటినుండి చేపడుతున్న వీరి బదిలీలను వెంటనే నిలిపియాల్సిందిగా డిమాండ్ చేశారు ఒకవేళ అధికారులు వినకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని వివిధ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి వీరికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

# ఈటెల రాజేందర్‌ను సత్కరించిన బీహార్ అసోసియేషన్






**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో, తెలంగాణ నుంచి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచి, మల్కాజ్ గిరి గడ్డపై కాషాయ జెండా ఎగురవేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విజయంలో భాగస్వామ్యులైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, బీహార్ అసోసియేషన్ (హైదరాబాద్)వారు బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని మానసరోవర్ హిల్స్ గేటెడ్ కమ్యూనిటీలో అభినందన సభ ఏర్పాటుచేసి ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ ని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు, ఈ అభినందన సభలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, ఈటెల రాజేందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం అక్కడకు విచ్చేసినటువంటి నాయకులను కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి, సభ ఏర్పాటు చేసినటువంటి బీహార్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, డివిజన్ లోని బిజెపి నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ్ రథయాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్లో కూకట్ పల్లి ఇస్కాన్ ఆలయం వారిచే నిర్వహిస్తున్న పూరి జగన్నాథ్ స్వామి వారి రథ యాత్రను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి,పట్టణ నాయకులు ఎరుకల హేమెందర్ గౌడ్ ,,కౌన్సిలర్లు ముక్కార్ల మల్లేష్ యాదవ్,,గౌలికార్ అరుణ రాజేష్,,పట్టణ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్,,పన్నీరు భరత్,,కౌకుంట్లా భలరెడ్డి,కూరగాయల కృష్ణ,,కాలకుంట్ల శేఖర్,,గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్,, మరియు పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ క్ష్మీనగర్ కాలనీ వాసి దాతృత్వం

**- సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్తులు**

**తెలంగాణ వీణ,ఉప్పల్:** బోడుప్పల్ లక్ష్మీనగర్ కాలనీ నుంచి ఇతర కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ వర్షకాలంలో రోడ్డు మరింతా చెడిపోయింది. దీంతో ఈ రోడ్డుకు సొంత ఖర్చుతో పూర్తిస్థాయి మరమ్మత్తులు చేయించడానికి లక్ష్మీనగర్ కాలనీ వాసి ర్యాకల లక్ష్మీనారాయణ ముందుకు వచ్చారు. జేమ్స్ హౌస్ నుండి శ్రీ అంజనా చారీ హౌస్ వరకు రోడ్ ప్యాచింగ్ పని పూర్తి చేశారు. లక్ష్మీనగర్ కాలనీతో పాటు సమీప కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్నట్టు ర్యాకల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ విషయంలో తనకు సహకరించిన 7వ డివిజన్ కార్పొరేటర్ బోడుప్పల్, అసోసియేషన్ సభ్యులు కాలనీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనారాయణ దాతృత్వంతో రోడ్డు సమస్య పరిష్కారమైందని, ఆనందం వ్యక్తం చేశారు లక్ష్మీనగర్ కాలనీ వాసులు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా :**మర్కుక్ మండలం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాములపర్తి సమీపంలోని ఓ కళ్యాణ మంటపంలో జరిగిన కార్యక్రమంలో కలుసుకున్నారు. 32 ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో అప్పటి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు నరహరి రావు, విట్టల్, ఆంజనేయులు, రామ్ రెడ్డి, ప్రభాకర్,మహబూబ్ అలీ పాల్గొన్నారు. విద్యార్థులు శ్రీధర్ రెడ్డి, పద్మాకర్, గోవర్ధన్ రెడ్డి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, విజయలక్ష్మి తో పాటు పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.



# ఉచిత దంత శిబిరాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**తెలంగాణ వీణ, కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి కారా?నా దర్గా లాల సహా గ్రౌండ్ జామ మసీద్ లో డాక్టర్ గొల్లపూడి అమర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత బ్రేస్ దంత శిబిరాన్ని ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ .ఉచిత సేవ చేయడం చాలా గొప్ప విషయమని డాక్టర్ అమర్ ప్రసాద్ ను అభినందించారు.రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని ఇలాంటి శిబిరాలు ఏర్పాటుచేసి పేద ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు..ఈ ఉచిత దంత శిబిరంలో ఇక్కడి ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం జామ మసీదులో అల్లాను దర్శించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరుకున్నారు.



ప్రజాభవన్‌లో నల్ల పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వాన మేరకు మహంకాళి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రజాభవన్ లో జరిగిన బోనాల జాతర ఉత్సవాలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై వారి తో కలిసి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి ,ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణ వీణ/కంటోన్మెంట్

# డాక్టర్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..



**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్ నీ కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రశేఖర్ శివశంకర్, రవి, రాజు, నవీన్, ప్రవీణ్, రాజేందర్, శ్రీనివాస్, మహేష్, ప్రశాంత్, చందులు పాల్గొన్నారు.

# దిశగా స్ఫూర్తి ప్రగతి విజువల్ ఇంపారెడ్ ఆర్గనైజేషన్ సమావేశం..

**తెలంగాణ వీణ/ఓయూ:** మలక్పేట్ లూయిస్ బ్రెయిలీ పార్కులో స్ఫూర్తి ప్రగతి విజువల్ ఇంపారెడ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా స్ఫూర్తి ప్రగతి విజువల్ ఇంపారెడ్ ఆర్గనైజేషన్ ముందడుగు వేసింది ఈ యొక్క రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అందులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు.స్ఫూర్తి ప్రగతి విజువల్ ఇంపారెడ్ ఆర్గనైజేషన్ . బ్రోచర్, లెటర్ ఐడి , ఆవిష్కరించారు. స్ఫూర్తి ప్రగతి విజువల్ ఇంపారెడ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్, కోశాధికారి రాజ్ కుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరన్న , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహేందర్ , వంశీకృష్ణ , ఈసి సభ్యులు వీరబాబు , సింధుజ.సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ

జనరల్

సోమవారం 15 జూలై 2024

# డీఎస్పీ జిల్లా మొదటి మహాసభను విజయవంతం చేయండి

**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు**



**తెలంగాణ వీణ,సిద్దిపేట జిల్లా:** 22వ తేదీన జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మొదటి (ప్లీనరీ) మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు కోరారు.ఆదివారం మహాసభ కరపత్రాన్ని మిరుదొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద ఉన్న 93% బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల పేదల తరపున ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు.తెలంగాణ గడ్డమీద మూడు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఆయా పార్టీలో ఉన్న బీసీ ఎస్టీలను జెడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాలకే పరిమితం చేస్తూ ఎమ్మెల్యే,ఎంపీ మెజార్టీ స్థానాలలో అగ్రకులాలకు పూర్తి చేసి విజయం సాధిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్ర పాలన మొత్తం చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. పేదలందరినీ ఏకం చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,మండల అధ్యక్షులు దీపక్ రాజ్,మండల నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆక్రమించిన భూములను ప్రభుత్వానికి, ప్రజలకు అప్పగించకుంటే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తాం: సిపిఐఎం

**తెలంగాణ వీణ, సిద్దిపేట్ జిల్లా:** సిద్దిపేట్ జిల్లా చేర్యాల్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూధాన్, సీలింగ్, వెంచర్ భూములను ప్రభుత్వానికి, ప్రజలకు, మున్సిపాలిటీకి వెంటనే అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేసి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, భూ కబ్జాలు చేస్తూ అధికారులను లోబర్చుకొని రికార్డులు మార్చుకొని భూములను అనుభవిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడి వాస్తవాలను తెలుసుకోకుండా సిపిఎం పార్టీని, సిపిఎం నాయకులను విమర్శించే నైతికత తమ స్వార్థం కోసం రకరకాల పార్టీలు మారే సనాది భాస్కర్, చెరుకు రమణారెడ్డి లకు లేదని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, తాజా మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మత్స్య కార్మిక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి లు హెచ్చరించడం జరిగింది. ఆదివారం రోజున చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో చేర్యాల ప్రాంత ముఖ్య కార్యకర్తల సమావేశం బండ కింది అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొంగరి వెంకట మావో, తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, తేలు ఇస్తారి లు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో సిపిఎం పార్టీ అలుపెరుగని ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నదని ఈ పోరాటాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రభుత్వ సీలింగ్ భూదాన్ భూములను మరియు వెంచర్ భూములను ప్రభుత్వ చట్టాలను తుంగలో తొక్కి రెవెన్యూ సబ్ రిజిస్టర్ అధికారులను లోవర్చుకొని తన ధన బలము అధికార



పొలంతో సుమారు 30 ఎకరాల 21 భూమిని ప్రభుత్వానికి ప్రజలకు చెందాల్సిన ఈ భూములను ఆక్రమించి అనుభవిస్తున్నాడని ఈ భూములను వెంటనే ప్రభుత్వానికి ప్రజలకు అప్పగించాలని ఇటీవల సిపిఎం పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలుగుదేశం, టి ఎమ్ ఆర్ పి ఎస్ సంయుక్తంగా చేస్తున్న పోరాటాలను ప్రజలు ప్రశంసిస్తుంటే కొంతమంది కొమ్మూరి ప్రతాపరెడ్డి ఎంగిలి మెతుకులకు అలవాటు పడ్డ వ్యక్తులు, తమ ఉనికి కోసం పార్టీలను మార్చే వ్యక్తులు సిపిఎం పార్టీ పోరాటాలను సిపిఎం నాయకులను విమర్శించడం సూర్యుని పైన ఉమ్మి వేయడం లాంటిదని ఈ విమర్శలు మానుకోవాలని ఇప్పటికైనా ఈ భూముల రికార్డులను తెలుసుకొని మాట్లాడాలని విమర్శించడమే పనిగట్టుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల పట్టణంలో 984, 985, 987 సర్వే నంబర్లలో వెంచర్ చేసి వెంచర్ నిబంధనలను గాలికి వదిలేసి వెంచర్లో నివసిస్తున్న ప్రజల అవసరార్థం బడి ఆట స్థలము పబ్లిక్ పార్క్ లాంటి వాటికి మున్సిపాలిటీకి వెంచరు చేసిన భూమిలో పది శాతం భూమిని అప్పగించాల్సిన దానిని రెండు ఎకరాల భూమిని తన వద్దే ఉంచుకొని ఇతరులకు అమ్మాలని చూస్తున్నాడని ఈ భూమిని వెంటనే మున్సిపాలిటీకి అప్పగించాలని, చేర్యాల శివారు వావిళ్ళ వంపులో 1030 సర్వే నంబర్లో ఏడెకరాల ఒక గుంట భూదాన్ భూమిని రెవెన్యూ అధికారులను, సబ్ రిజిస్టార్ ను లోవర్చుకొని రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూములను అనుభవిస్తున్నాడని, వందలాది ఎకరాల భూములు గల కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ప్రభుత్వ భూదాన్ భూమిని పట్టా చేసుకొని ఎలా అనుభవిస్తున్నాడో సిపిఎం ను విమర్శించే వారు ముందు తెలుసుకోవాలని ఇప్పటికైనా కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించి అనుభవిస్తున్న భూములను ప్రభుత్వానికి ప్రజలకు అప్పగించాలని లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రభుత్వా నికి ఆక్రమించిన భూములను అప్పజెప్పకుండా వ్యవహరిస్తే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని, ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదల చేత ఈ భూములలో జెండాలు పాతించి గుడిసెలు వేయిస్తామని అంచలంచలుగా ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎర్ర బోసు అశోక్, దాసరి చక్రపాణిలు పాల్గొన్నారు.

# కార్నివల్ పోస్టర్ ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** సెలబ్రిటీ సొసైటీ సౌమిక సంహిత్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో జరిగే తెలంగాణ కార్నివల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆదివారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావు ఆవిష్కరించారు. స్థానిక బూడిగడ్డలోని సౌమిక సంహిత్ మినీ స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ గౌరవ అతిథిగా హాజరైన సింగరేణి రిటైర్డ్ జిఎం అందెల ఆనందరావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే తెలంగాణ కార్నివల్ నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన త్యాగదనుల చరిత్రలు తెలంగాణ పండుగలకు తెలంగాణ వంటకాలు తెలంగాణ ప్రజల జీవనశైలి మొదలైన అంశాలతో సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు. అత్యంత భారీ వ్యయ ప్రయాసల కోర్చి సెలబ్రిటీ సొసైటీ సౌమిక సంహిత్ ఆర్ట్స్ రథసారథి వర్ధమాన సినీ దర్శకులు నటులు సౌండ్ ఇంజనీర్ త్వరలో విడుదల కాబోయే" నర్మద" చిత్ర దర్శకులు బండి సుభాకర్ సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్ ధనరాజ్ నేతృతంలో సెప్టెంబర్ లో నిర్వహించబోయే తెలంగాణ కార్నివల్ నిర్వహణ చారిత్రాత్మకం మన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు తదితరులను ఆహ్వానించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలను సిరుల తల్లి సింగరేణి సహకారాన్ని స్థానిక ప్రముఖుల సహకారాలను తీసుకొని దిగ్విజయంగా నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం సినీ నిర్మాత నటులు గౌతమి నర్మద చిత్రాల నిర్మాత ఆళ్ల రాఘవ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యంత వైభవంగా జరిగిన ఆత్మీయ కార్యక్రమంలో సినీ నిర్మాత నటులు ఆళ్ల రాఘవ, వర్ధమాన సినీ దర్శకులు నటులు సౌండ్ ఇంజనీర్ బండి సుభాకర్, సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్





ధనరాజ్, మధుర గాయకులు అపరబాలు అల్లి శంకర్, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, సినీ నటులు గుప్త , ప్రముఖ కళాకారిణి సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు మునీల, సంఘ రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, వైద్యవిద్వాన్ డాక్టర్ జోసఫ్, ప్రముఖ వ్యాఖ్యాత గ్రంధి శశికళ, సినీ నటులు సుందరమ్మ, అన్నపూర్ణ, విజయ, లక్ష్మీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం(పీర్ల) పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్







**తెలంగాణ వీణ, యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్ల పల్లి,బీసీ కాలనీలో,మొహారం (పీర్ల) పండుగ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలసి ఆడారు.మొహారం పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ వేడుకల్లో కౌన్సిలర్లు,పట్టణ, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1994 – 1995 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా నిర్వహించారు విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులు సత్యనారాయణ, బంగారు రెడ్డి,సత్యనారాయణ రెడ్డి కి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు,దాదాపు మూడు దశాబ్దాల క్రితం చదువుకున్న అందరూ ఒక చోట కలుసుకుని కష్టసుఖాలు పంచుకున్నారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు భాగ్యరెడ్డి, అత్తెల్లి నవీన్ గుప్త,విష్ణువర్ధన్ రెడ్డి,రమేష్ రెడ్డి, మంతూర్ విష్ణు, కొండల్ రెడ్డి, మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ చిన్ననాటి మిత్రులం అందరం ఒక కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం సంతోషంగా ఉందని,చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం జరిగిందని అన్నారు.



## గిల్పై విమర్శలు.. స్పందించిన జైస్వాల్

హైదరాబాద్ : జింబాబ్వేతో నిన్న జరిగిన 4వ టీ20లో గిల్ స్ట్రైకింగ్ ఇవ్వకపోవడంతో జైస్వాల్ సెంచరీ మిస్ చేసుకున్నాడని సోషల్ మీడియాలో విమర్శలొచ్చాయి.దీనిపై గిల్కు మద్దతుగా జైస్వాల్ స్పందించారు. 'గిల్, నేను వికెట్ పడకుండా మ్యాచ్ను త్వరగా ముగించాలనే లక్ష్యంతోనే ఆడాం. అతడితో కలిసి పరుగులు చేయడాన్ని ఆస్వాదించా' అని స్పష్టత ఇచ్చారు. కాగా జైస్వాల్ 93 రన్స్తో అజేయంగా నిలిచి సెంచరీ మిస్ చేసుకున్నారు.

## చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్..



టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో కనివినీ ఎరుగని రికార్డ్ నమోదు చేశాడు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్లో తొలి బంతికే 13 పరుగులు రాబట్టిన తొలి బ్యాటర్గా చరిత్రకెక్కాడు.జింబాబ్వేతో ఆదివారం జరిగిన ఐదో టీ20లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్లో టీమిండియా టాస్ ఓడి బ్యాటింగ్కు దిగగా.. తొలి ఓవర్ను జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా వేసాడు. ఫస్ట్ బాల్ను అతను నోబాల్గా వేయగా.. యశస్వి జైస్వాల్ సిక్స్ బాదాడు. నడుము కంటే ఎత్తులో వచ్చిన ఈ బంతిని యశస్వి జైస్వాల్.. ఓవర్ డీప్ స్క్వేర్ లెగ్ దిశగా సిక్సర్ తరలించాడు. నడుము కంటే ఎత్తులో ఈ బంతి రావడంతో అంపైర్ నోబాల్గా ప్రకటించాడు.ఫ్రీ హిట్గా లభించిన మరుసటి బంతిని జైస్వాల్.. బ్యాక్ఫుట్లో స్ట్రైట్గా సిక్సర్ బాదాడు. దాంతో ఒక్క బంతికే టీమిండియాకు 13 పరుగులు లభించాయి. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్గా యశస్వి జైస్వాల్ చరిత్రకెక్కాడు. 21 ఏళ్ల టీ20 క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ బ్యాటర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. ప్రస్తుతం ఈ రికార్డ్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 167 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో ఫోర్, 4 సిక్స్లతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. శివమ్ దూబే(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్లతో 26) మెరుపులు మెరిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని రెండు వికెట్లు తీయగా.. సికందర్ రాజా, బ్రాండన్ మవుతా తలో వికెట్ తీసారు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన జింబాబ్వే ముఖేష్ కుమార్ ధాటికి 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో డియోన్ మైర్స్(32 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్తో 34), మరుమని(24 బంతుల్లో 5 ఫోర్లతో 27), ఫరాజ్ అక్రమ్(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్లతో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో ముఖేష్ కుమార్ నాలుగు వికెట్లు తీయగా.. తుషార్ దేశ్పాండే, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ తలోవికెట్ పడగొట్టారు.శివమ్ దూబే(2/25)రెండువికెట్లు తీసాడు.



## రారాజు అల్కరాజ్.. ఫైనల్లో జొకోవిచ్పై ఘన విజయం!

ప్రతిష్టాత్మక వింబుల్డన్ టెన్నిస్ టోర్నీలో స్పెయిన్ సెన్సేషన్ కార్లోస్ అల్కరాజ్ విజేతగా నిలిచాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో అల్కరాజ్ 6-2, 6-2, 7-6(7-4) తేడాతో సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్కు మరోసారి షాకిచ్చాడు.రెండు గంటల పాటు జరిగిన ఈ టైటిల్ ఫైట్లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన కార్లోస్ అల్కరాజ్.. 24 గ్రాండ్స్లామ్ టైటిల్స్ గెలిచి జొకోవిచ్ను మట్టికరిపించాడు.తొలి రెండు సెట్లను అలవోకగా గెలిచిన అల్కరాజ్.. మూడో సెట్లో మాత్రమ చెమటోడ్చాడు. తన అనుభవాన్ని అంతా ఉపయోగించిన జొకోవిచ్.. అల్కరాజ్కు చుక్కలు చూపించాడు. మూడో సెట్లో ఇద్దరూ హోరాహోరీగా తలపడటంతో టైబ్రేక్కు దారి తీసింది. ఇందులోనూ ఇద్దరూ నువ్వు నేనా అన్నట్లు పోటీ పడ్డారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన అల్కరాజ్ జొకోవిచ్ను బోల్తా కొట్టించాడు. చివరకు 7-4తో మూడో సెట్ను సొంతం చేసుకొని టైటిల్ కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండోసారి వింబుల్డన్ విజేతగా నిలిచాడు.ఈ ఓటమితో 25 గ్రాండ్స్లామ్ టైటిల్ గెలవాలని భావించిన జొకోవిచ్ కల చెదిరింది. 24 గ్రాండ్స్లామ్స్ టైటిల్స్ గెలిచిన మార్గరెట్ కోర్ట్ను అధిగమించాలన్న జొకోవిచ్ లక్ష్యం నెరవేరలేదు.గతేడాది జరిగిన వింబుల్డన్ ఫైనల్స్లోనూ ఈ ఇద్దరే తలపడ్డారు. అప్పుడు కూడా అల్కరాజ్.. 1-6, 7-6, 6-1, 3-6, 6-4 తేడాతో విజయం సాధించి తొలి వింబుల్డన్ టైటిల్ అందుకున్నాడు. ఇప్పటి వరకు నాలుగు సార్లు గ్రాండ్స్లామ్ ఫైనల్స్ చేరిన అల్కరాజ్ నాలుగుసార్లూ విజేతగా నిలిచాడు.

## వీడ్కోలు సమయంలో భావోద్వేగంతో ధోనీని హగ్ చేసుకున్న రాధిక మర్చంట్

ముఖేష్ అంబానీ మరియు నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ మరియు రాధిక మర్చంట్ వివాహం జూలై 12న జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో అత్యంత వైభవంగా జరిగింది.'శుభ్ ఆశీర్వాద్' వేడుక జూలై 13న జరిగింది, ఇందులో దేశంలోని మరియు ప్రపంచంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంత్ అంబానీ మరియు రాధిక మర్చంట్ వివాహానికి క్రికెటర్లు కూడా హాజరయ్యారు. వీరిలో మహేంద్ర సింగ్ ధోనీ, సచిన్ టెండూల్కర్, జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా, ఇషాన్ కిషన్, యుజువేంద్ర చాహల్, కేఎల్ రాహుల్ ఉన్నారు.ఎంఎస్ ధోని సోషల్ మీడియాలో చాలా తక్కువ యాక్టివ్గా ఉంటాడని తెలిసిందే. అయితే మాహీ సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేస్తే అది క్షణాల్లో వైరల్ గా మారుతుంది. తాజాగా ధోని తన ఇన్స్టాగ్రామ్లో అనంత్ మరియు రాధికతో ఉన్న చిత్రాన్ని పంచుకున్నాడు. ఈ చిత్రంలో అతనితో పాటు భార్య సాక్షి, ముఖేష్ అంబానీ, అనంత్ అంబానీ, రణవీర్ సింగ్ మరియు దీపిక ఉన్నారు. తెల్లటి డిజైనర్ షెర్వానీ ధరించిన ధోనీ, తన చెల్లెలికి వీడ్కోలు పలుకుతున్నట్లుగా రాధికను కౌగిలించుకున్నాడు. రాధిక కూడా ధోనిని చెల్లెలులా కౌగిలించుకుని భావోద్వేగానికి గురైంది.ధోనీ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో అనంత్ మరియు రాధికతో ఉన్న ఫోటోను పంచుకున్నాడు. అతను ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. రాధిక మీ మనోహరమైన చిరునవ్వు ఎప్పటికీ చెరిగిపోకుండా చూసుకోండి. అలాగే అనంత్ దయచేసి రాధికను జాగ్రత్తగా చూసుకోండి. మీ వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని, అలాగే త్వరలో మిమ్మల్ని కలుస్తాను అంటూ ధోనీ పేర్కొన్నాడు.క్రికెట్



మైదానంలో సిక్సర్లతో అభిమానులను ఉర్రూతలూగించిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అనంత్ అంబానీ వివాహానికి ప్రత్యేక అతిథిగా వచ్చారు. పెళ్లి ఊరేగింపులో ధోనీ అందరినీ ఆశ్చర్యపరిచాడు. పెళ్లిలో జోరుగా డ్యాన్స్ చేశాడు. అతను డ్యాన్స్ చూసి అతని ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేశారు. ధోనీ డ్యాన్స్ సోషల్ మాధ్యమాలలో విరాళ గా మారింది.

## నాలుగేళ్లకే బ్యాట్ పట్టిన చిన్నారి

ఆమె వయసు నాలుగేళ్లు మాత్రమే. బ్యాట్ కంటే కొంచెం పొడుగ్గా ఉండొచ్చు కానీ.. బ్యాట్ ఊపితే క్రికెట్ లెజెండ్స్ సైతం సైతం ఆశ్చర్యపోతారు.చిన్న వయసులోనే భవిష్యత్తు భారత మహిళా క్రికెటర్ గా కితాబు అందుకున్న ఈ వండర్ బేబీ రిషికా సర్కార్గురించి చెప్పుకోవాల్సింది చాలానే ఉంది.తన అద్భుతమైన బ్యాటింగ్కి ఫిదా అయిన యువరాజ్ సింగ్ తన సంతకం చేసిన బ్యాట్ను ఆమెకు బహుమతిగా పంపాడు. అంతే కాదు మెర్లిన్ గ్రూప్ రిషికకు స్కాలర్షిప్ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. కోల్కతాలోని యువరాజ్ సింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఆమెకు ఉచిత శిక్షణను ఏర్పాటు చేసింది. రిషిక తండ్రి రాజీవ్ సర్కార్ మాట్లాడుతూ నేను క్రికెటర్ని అయ్యి దేశం కోసం ఆడాలని అనుకున్నాను కానీ ఆర్థిక పరిస్థితుల కారణంగా నా కలను నెరవేర్చుకోలేకపోయాను. కొడుకు అయినా, కూతురైనా సరే, నా బిడ్డను క్రికెటర్ని చేయాలని నిర్ణయించుకున్నాను. నా కూతురికి నడవగలిగే వయసు వచ్చినప్పుడు నేను ఆమెకు క్రికెట్ నేర్పించడం మొదలుపెట్టాను. ఈ జర్నీలో ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని చెప్పుకొచ్చాడు రాజీవ్.క్రికెట్ అంటే మగవాళ్ళు ఆడేది అని బంధువులు హేళన చేశారని. మహిళా క్రికెటర్లను ఎవరూ గుర్తించడం లేదు. నీ కూతురికి క్రికెట్ నేర్పించి ఏం చేస్తావు అని ఏవేవో విమర్శలు చేసేవారు. అయితే తన కూతుర్ని గొప్ప క్రికెటర్ని చేయడానికి తన జీవితాన్ని అయినా త్యాగం చేస్తానని చెప్పాడు రాజీవ్. ఎప్పటికైనా తన కుమార్తె భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహించి దేశం కోసం ప్రపంచకప్ సాధించాలనేది నా కల అని అన్నాడు.



## అది స్పోర్ట్స్ జర్నలిస్టులతోనే సాధ్యం: ఎమ్మెస్కే ప్రసాద్

క్రీడా జర్నలిస్టులతోనే ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. కేఎస్జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన..స్పోర్ట్స్ జర్నలిస్టుల కష్టాన్ని గుర్తించి, గౌరవించాలన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్జేఏటీ) ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు కేఎస్జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) టీ20 టోర్నీ జరగనుంది.ఈ టోర్నీలో మొత్తం పది మీడియా సంస్థలకు చెందిన జట్లు తలపడనున్నాయి. ఈ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెస్కే ప్రసాద్తో పాటు శాట్జ్ చైర్మన్ శివసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ట్రోఫీని ఆవిష్కరించారు. అనంతరం కేఎస్జీ సంస్థ చైర్మన్, ఇండి రేసింగ్ టీమ్ ఓనర్ కె.అభిషేక్ రెడ్డి, త్రుక్ష ఫుడ్స్ ఎండీ సీహెచ్. భరత్ రెడ్డి, లైఫ్స్పాన్ ప్రతినిధి భరణి 10 జట్ల కెప్టెన్లకు క్యాప్స్ ప్రదానం చేశారు.ట్రోఫీ ఆవిష్కరణ తర్వాత ఎమ్మెస్కే మాట్లాడుతూ ప్రొఫెషనల్ పద్ధతిలో జర్నలిస్టులు క్రికెట్ ఆడనుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏ క్రీడలోనైనా వర్ధమాన ఆటగాళ్లను వెలుగులోకి తీసుకురావాలంటే అది క్రీడా జర్నలిస్టులతోనే సాధ్యమవుతుందని చెప్పారు. వారి కష్టాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి, గౌరవించాలన్నారు.శివసేనారెడ్డి మాట్లాడుతూ జేపీఎల్తో క్రీడల ప్రాధాన్యత, అవశ్యకతపై ప్రజలకు ఒక మంచి సందేశం వెళ్లనుందన్నారు. ఈ టోర్నీకి శాట్జ్ తరఫున పూర్తి సహాయసహకారలందిస్తామని తెలిపారు. అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. జేపీఎల్ అనే క్రికెట్ టోర్నీ ఆలోచన రావడం



గొప్ప విషయమని, తీవ్ర పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు ఈ లీగ్తో కొంత ఉపశమనం లభిస్తుందని చెప్పారు.లీగ్లో ఆడుతున్న అన్ని జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భరత్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ హితం కోరే జర్నలిస్టులందరూ ఇలా ఒకే వేదికపై కలిసి, లీగ్లో ఆడనుండడం కనులపండుగగా ఉందన్నారు. భరణి మాట్లాడుతూ జేపీఎల్లో జర్నలిస్టులందరూ రాణించాలని, లీగ్ విజయవంతమవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్త పత్రికలు, చానెళ్ల నుంచి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ క్రికెట్లో విషాదం.. ఆల్ రౌండర్ బిల్లీ ఇబాదుల్లా కన్నుమూత

పాకిస్తాన్ క్రికెట్లో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ క్రికెటర్ బిల్లీ ఇబాదుల్లా కన్నుమూశారు. 1964లో టెస్టు అరంగేట్రంలోనే సెంచరీ చేసిన పాకిస్థాన్ ఆల్ రౌండర్ బిల్లీ ఇబాదుల్లా 88 ఏళ్ల వయసులో పలు అనారోగ్య కారణాలతో మృతి చెందారు.పాకిస్థాన్ మాజీ ఆల్ రౌండర్ బిల్లీ ఇబాదుల్లా జూలై 12, శుక్రవారం నాడు కన్నుమూశారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. టెస్టు అరంగేట్రంలోనే సెంచరీ చేసిన తొలి పాకిస్థాన్ బ్యాటర్గా బిల్లీ ఇబాదుల్లా ఘనత సాధించారు.బిల్లీ అక్టోబర్ 1964లో నేషనల్ స్టేడియంలో ఆస్ట్రేలియాపై తిరిగి 330 బంతుల్లో 20 ఫోర్లతో 166 పరుగులు చేశాడు. అదే మ్యాచ్లో వికెట్ కీపర్ అబ్దుల్ కదిర్తో కలిసి ఓపెనింగ్ వికెట్కు 249 పరుగులు జోడించాడు. 60 ఏళ్ల తర్వాత, టెస్టు క్రికెట్ చరిత్రలో ఇద్దరు అరంగేట్రం చేసిన అత్యధిక భాగస్వామ్యం ఇది. ఆ తర్వాత యాసిర్ హమీద్,



ఫవాద్ ఆలం, జావేద్ మియాందాద్, ఉమర్ అక్మల్, అజర్ మహమూద్, అలీ నఖ్వీ, మహ్మద్ వాసిమ్, అబిద్ అలీ, యూనిస్ ఖాన్, తౌఫీక్ ఉమర్ అరంగేట్రంలోనే పాక్ తరఫున సెంచరీలు చేశారు.వార్విక్షైర్ తరఫున ఇబాదుల్లాతో కలిసి ఆడిన డెన్నిస్ అమిస్ తన మాజీ సహచరుడికి నివాళు లర్పించాడు. బిల్లీ ఇబాదుల్లా 4 టెస్టులు ఆడాడు, అందులో అతను తన పేరుకు వందతో 31.62 సగటుతో 253 పరుగులు చేశాడు. అతను ఫస్ట్-క్లాస్ క్రికెట్లో 417 మ్యాచ్ల నుండి 27.28 సగటుతో 22 సెంచరీలు, 82 అర్ధసెంచరీలతో 17078 పరుగులు సాధించి అతని ప్రయత్నాలకు ఒక సంచలన రికార్డును కలిగి ఉన్నాడు. అతను 64 లిస్ట్ ఏ మ్యాచ్లు ఆడాడు. 2 అర్ధ సెంచరీలతో 16.91 సగటుతో 829 పరుగులు చేశాడు. అతని పేరు మీద 75 అత్యధిక స్కోరు చేశాడు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగా హీరో

**హైదరాబాద్ :** ఇటీవల ఓ తండ్రి, కూతురుకు సంబంధించిన వీడియోపై సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు అనుచితంగా వీడియో చాట్ చేసిన ఘటన అందరికీ తెలిసిందే.టాలీవుడ్ హీరో సాయి దుర్గా తేజ్ ఈ వీడియో విషయాన్ని తెరపైకి తెచ్చారు. తమ పిల్లలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తల్లిదండ్రులు సోషల్ మీడియాలో పోస్టు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన సాయి దుర్గా తేజ్ అదే సమయంలో, సోషల్ మీడియాలో అరాచకాలపై తగిన చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా, ఇదే అంశంపై సాయి దుర్గా తేజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. దీనిపై ఆయన స్వయంగా సోషల్ మీడియా ద్వారా వివరాలు తెలిపారు.'నా కోసం మీ విలువైన సమయం కేటాయించినందుకు థాంక్యూ సీఎం రేవంత్ అన్న పిల్లలపై అకృత్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగం తదితర అంశాలపై నేను చెప్పింది విని, అర్థం చేసుకుని, దీనిపై ఎలాంటి కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించినందుకు మీకు ధన్యవాదాలు. మన సమాజాన్ని పిల్లలకు సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి వీలు కల్పించే కఠినమైన నిబంధనలు, చర్యలకు శ్రీకారం చుడతామని మీరు హామీ ఇవ్వడం అభినందనీయం. సత్వరమే స్పందించి న్యాయం చేసేందుకు మీరు చూపిన నిబద్ధతకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి సమస్యలపై నా సర్వశక్తులు ఒడ్డి పోరాడడం ఇక ముందు కూడా కొనసాగుతుంది' అని సాయి దుర్గా తేజ్ ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పటి ఫొటోను కూడా పంచుకున్నారు.

## కొత్త అందాలతో మెరిసిపోతున్న

# బుట్ట బొమ్మ..!

బుట్ట బొమ్మ పూజా హెగ్డే సినిమాల పరంగా కాస్త తెలుగు ఆడియన్స్ కు దూరమైనా తన ఫోటో షూట్స్ తో మాత్రం ఫాలోవర్స్ని ఎట్రాక్ట్ చేస్తుంది.అమ్మడు మొన్నటిదాకా స్టార్ హీరోలందరితో జత కట్టింది. ఆమె చేసిన సినిమాలన్నీ మంచి సక్సెస్ అవ్వడంతో తిరుగు లేదని అనిపించుకుంది. ఐతే ఒకటి రెండు ఫ్లాపులు పడగానే పూజాని తీసి పక్కన పెట్టేశారు. రాధే శ్యాం రిజల్ట్ పూజా హెగ్డే కెరీర్ మీద చాలా ఇంపాక్ట్ పడేలా చేసింది.ఐతే సౌత్ నుంచి సినిమాలు రాకపోయినా బాలీవుడ్లో ఛాన్సులు అందుకుంటుంది అమ్మడు. ప్రస్తుతం హిందీలో ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్డే ఈమధ్యనే సూర్య 44వ సినిమాలో ఛాన్స్ అందుకుంది. కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్ లో తెరకెక్కనున్న ఈ సినిమాతో కోలీవుడ్లో కూడా రాణించాలని చూస్తుంది పూజా హెగ్డే.పూజా హెద్దే ఏం చేసినా సరే ఒక రేంజ్ లో ఉంటుంది. అందులో భాగంగానే అమ్మడు లేటెస్ట్ గా కొత్త ఫోటో షూట్ తో అలరిస్తుంది. రీసెంట్ గా జరిగిన అంబాని ఇంటి వేడుకల్లో పూజా తన లుక్స్ తో మెస్మరైజ్ చేసింది. సరికొత్త అందాలతో బుట్ట బొమ్మ మెరిసిపోయింది. తనని ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలని అనిపించేలా చేసుకుంది. అనంత్ రాధిక ల మ్యారేజ్ లో ఎంతోమంది సెలబ్రిటీస్ అటెండ్ అవ్వగా ఎవరికి వారు తగ్గేదేలే అన్న రేంజ్ లో అందాలతో ఆకట్టుకున్నారు.వారిలో పూజా హెగ్డే అయితే తన అవుట్ ఫిట్ తో అదరగొట్టేసింది. యెల్లో కలర్ డ్రెస్ లో



పూజా నిజంగానే ఒక ఏంజెల్ అనిపిస్తుంది. సినిమాల విషయంలో కాస్త దూకుడు తగ్గిందనే కానీ అమ్మడు మాత్రం సోషల్ మీడియా లో మాత్రం ఒక రేంజ్ లో క్రేజ్ తెచ్చుకుందని చెప్పొచ్చు.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న 'ఆడుజీవితం'



**హైదరాబాద్:** సినీ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఆడుజీవితం(ది గోట్ లైఫ్)' ఎట్టకేలకు ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ మూవీ జులై 19 నుంచి నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ కానుంది.సుమారు 4 నెలల కిందట థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద రూ.160 కోట్లు కొల్లగొట్టింది. 2008లో అత్యధికంగా అమ్ముడైన మలయాళ నవల 'గోట్ డేస్' ఆధారంగా డైరెక్టర్ బ్లెస్సీ ఈ మూవీని తెరకెక్కించారు.

# ఇండియన్ 2కు ఇది ఊహించని దెబ్బ..!




ప్రముఖ దర్శకుడు శంకర్ డైరెక్షన్లో విశ్వనటుడు కమల్ హసన్ నటించిన సినిమా ఇండియన్ -2. భారతీయుడు సినిమా ఏరేంజ్లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.ఆ సినిమాలో ముసలి కమల్ హసన్ చేసే మర్మకళ గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటుంటారు. అయితే.. భారతీయుడు సినిమాకు సీక్వెల్గా భారతీయుడు-2 సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. రోబో సినిమా బ్లాక్బస్టర్ నుంచి ఇప్పటివరకు హిట్ కోసం చూస్తున్న శంకర్కు ఈ సినిమా కూడా నిరాశనే మిగిల్చింది. సౌత్ బాక్సాఫీస్ ఫ్రంట్ లోడ్ అయితే, హిందీ బాక్సాఫీస్ డిఫరెంట్ గేమ్.సౌత్ బాక్సాఫీస్ తరచుగా పెద్ద చిత్రాలకు భారీ ఓపెనింగ్-డే కలెక్షన్లు , తగ్గుదలని చూస్తుంది. హిందీలో ఉన్నప్పుడు, మొదటి రోజు ప్రధాన జాతీయ సెలవుదినం తప్ప, చెత్త సినిమాలు కూడా మొదటి శనివారం కలెక్షన్లలో వృద్ధిని చూస్తాయి. కానీ హిందీలో హిందుస్తానీ 2 పేరుతో భారతీయుడు 2, ఊహించని విధంగా అంచనాలను తారుమారు చేస్తోంది.రిలీజ్ డే కలెక్షన్ల హిందీలో కేవలం రూ. 1.25 కోట్లు నమోదు చేసిన ఈ చిత్రం మొదటి శనివారం కలెక్షన్లు మరింత పడిపోయాయి. హిందుస్తానీ 2 రెండవ రోజు కేవలం రూ. 1 కోటి మాత్రమే వసూలు చేసింది. దాని రెండు రోజుల మొత్తం నికరంగా 2.25 కోట్లకు చేరుకుంది. ఈ చిత్రం ప్రేక్షకుల నుండి పూర్తిగా తిరస్కరణను ఎదుర్కొన్నట్లు కనిపిస్తోంది.ఆల్-ఇండియా స్థాయిలో, ఇండియన్ 2 మొదటి రోజు దాదాపు 25 కోట్ల నెట్ వసూలు చేసింది, నైజాం / ఆంధ్రా ప్రాంతాలలో మంచి ప్రదర్శన కనబరిచింది. ఏది ఏమైనప్పటికీ, నైజాం/ఆంధ్రలో అతి పెద్ద దెబ్బ తగలడంతో కలెక్షన్లు బోర్డు అంతటా భారీగా పడిపోయాయి.భారతీయుడు 2 మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ 55 కోట్లు అయితే రెండవ రోజు కేవలం 30 కోట్లకు పడిపోయింది. దీంతో టోటల్ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ రెండు రోజుల్లో దాదాపు 85 కోట్లకు చేరుకోవడం దారుణం. ఈ చిత్రం విజయం సాధించాలంటే, ప్రపంచవ్యాప్తంగా 380-400 కోట్లు వసూలు చేయాలి, ఒక అద్భుతం జరిగితే తప్ప ఈ లక్ష్యం ఇప్పుడు చేరుకోలేదు.




## ఒంటరిగా ఉండలేక రాజ్ తరుణ్

# ఆత్మహత్యాయత్నం ..

చిత్రసీమలో ఇప్పుడు రాజ్ తరుణ్ - లావణ్యల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. వీరిద్దరికి సంబదించిన ఇష్యూ రోజు రోజుకు ఆసక్తిగా మారుతుండడంతో వీరికి సంబంధించి ఏ విషయం బయటకు వచ్చిన వైరల్గా మారుతుంది.తాజాగా రాజ్ తరుణ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం బయటకు రావడం తో అంత దీని గురించే మాట్లాడుకుంటున్నారు.ఉయ్యాలా జంపాల మూవీ తో హీరోగా పరిచమైన రాజ్ తరుణ్..ఆ తర్వాత వరుసగా హిట్స్ అందుకున్నాడు. ఆ తర్వాత ఫ్లాప్స్ ఎదురవ్వడం..కొత్త హీరోలు ఎంట్రీ ఇవ్వడం..సరికొత్త కథలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతుండడం తో రాజ్ తరుణ్ ను పట్టించుకునేవారే కరువయ్యారు. ఈ క్రమంలో తన మాజీ లవర్ లావణ్య..రాజ్ తరుణ్ పై పోలీస్ కేసు పెట్టడం ఒక్కసారిగా రాజ్ తరుణ్ ను వివాదాల్లోకి నెట్టింది. రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి నమ్మించాడని , రెండు సార్లు కడుపు కూడా చేసి అబార్షన్ చేయించాడని..ఇప్పుడు మరో హీరోయిన్ తో దగ్గరై తనను దూరం చేసాడని సాక్ష్యాలతో పోలీసుల ఎదుట కూర్చుంది. దీంతో రాజ్ తరుణ్ పై పలు సెక్షన్లపై కేసులు నమోదు చేసారు.ఈ క్రమంలో రాజ్ తరుణ్ స్నేహితుడు ,నటుడు మధునందన్ గతంలో రాజ్ తరుణ్ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విషయాన్నీ ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపి షాక్ ఇచ్చారు. కోవిడ్ ఉద్ధృతంగా ఉన్న సమయంలో ప్రభుత్వం లాక్డౌన్ ప్రకటించి, దానిని పొడిగించుకుంటూ పోవడం తో ఆ సమాయంలో గోవాకు విహారయాత్ర నిమిత్తం వెళ్లిన రాజ్తరుణ్ కుటుంబం లాక్డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. ఏదో కొద్దిరోజులు ఉంటుంది అనుకుంటే , ఏకంగా రెండు నెలలు లాక్డౌన్ ఉండటంతో రాజ్తరుణ్ హైదరాబాద్లోని తన ఇంట్లో ఒంటరిగా ఉండిపోయాడని మధునందన్ తెలిపారు. బిక్కుబిక్కుమంటూ ఒంటరిగా జీవించలేక తనకు ఓ రోజు ఫోన్ చేసి ఇంకో వారం పరిస్థితి ఇలాగే ఉంటే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పాడని ఆయన వెల్లడించారు. ఆ సమయంలో తన ఫ్రెండ్ కారుకి ఎమర్జెన్సీ పాస్ ఉండడం తో దాని ద్వారా ట్రాఫిక్ పోలీసులకు నిత్యావసర సరుకులు అందించే వాళ్లమని మధునందన్ తెలిపారు. ఇప్పుడు ఈయన చెప్పిన మాటలు సోషల్ మీడియా లో అంత మాట్లాడుకుంటున్నారు.

## రాయల్ లుక్లో మెరిసిన సచిన్

# ముద్దుల కూతురు..

గత కొన్నినెలలుగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. గతేడాది డిసెంబర్?లో ఎంగేజ్మెంట్, మార్చి ప్రారంభంలో జామ్నగర్లో ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ జరిగింది.ఇక జూలై 12న ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో వీరిద్దరి వివాహం ఘనంగా సినీ ప్రముఖులు సందడి చేశారు. ఇక ఈ వేడుకలో సచిన్ టెండుల్కర్ ముద్దుల కూతురు సారా టెండుల్కర్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.గత కొన్నినెలలుగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. గతేడాది డిసెంబర్?లో ఎంగేజ్మెంట్, మార్చి ప్రారంభంలో జామ్నగర్లో ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ జరిగింది. ఇక జూలై 12న ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో వీరిద్దరి వివాహం ఘనంగా సినీ ప్రముఖులు సందడి చేశారు.




GS9 TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్ , తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written